పెన్ పవర్
తెలంగాణ రౌండప్
శుక్రవారం 14 నవంబర్ 2025 పేజీలు 8

# బీసీ రిజర్వేషన్లపై పెదవి విప్పరేం?



## భాజపా ఎంపీలకు మహేశ్‌కుమార్ గౌడ్ సూటి ప్రశ్న

హైదరాబాద్ పెన్ పవర్: 'బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం రెండు బిల్లులను అసెంబ్లీలో ఆమోదించింది. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం వాటిని అడ్డుకుంటోంది. అయినా రాష్ట్రానికి చెందిన ఎంపీలు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ధర్మపురి అర్వింద్‌లు ఎందుకు నోరు విప్పడం లేదు' అని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన బోధన్ ఎమ్మెల్యే

-2 లో



మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది..



అగ్నికి ఆహుతి అయిన కీలక ఫైళ్లు..

# కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో అగ్నిప్రమాదం...!

- సర్కిల్-25 రెవెన్యూ విభాగంలో ప్రమాద ఘటన..
- అగ్నికి ఆహుతైన కీలక ఫైళ్లు.. ప్రమాదం సమయంలో విధుల్లో 8 మంది సిబ్బంది..
- సకాలంలో స్పందించిన జీడిమెట్ల పోలీసులు.. సిబ్బంది సురక్షితం.."




కుత్బుల్లాపూర్ జీహెచ్ఎంసి సర్కిల్-25 కార్యాలయం..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, నవంబర్ 13:** మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ జీహెచ్ఎంసి సర్కిల్-25 కార్యాలయం లోని రెవెన్యూ విభాగంలో, గురువారం అకస్మాత్తుగా అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.. కార్యాలయం లోని మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయని. క్షణాల్లోనే ఫైళ్లు, ఫర్నీచర్ మంటల్లో దగ్ధమవ్వడంతో దట్టమై పొగలు కమ్ముకున్నాయి.. అదే సమయంలో కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఎనిమిది సిబ్బంది ఆందోళనకు గురయ్యారు. దట్టమైన పొగ కారణంగా కొంతమంది శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వెంటనే సహాయక సిబ్బంది మరియు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మంటల్లో చిక్కుకున్న 8మంది జీహెచ్ఎంసి ఉద్యోగులను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు.. ఫైర్ సిబ్బంది సమాచారం అందుకొని ఫైరింజిన్‌లతో ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. పెద్ద ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు.. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఉండొచ్చని భావిస్తున్నారు.. ఘటనపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.. మరోవైపు జీహెచ్ఎంసిలో ముఖ్యమైన విభాగంలో రెవెన్యూ విభాగం కూడ ఒకటి, ప్రమాదంపై పలు అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి..





# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

- 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో నిర్వహణకు సన్నాహాలు
- 9న దార్శనిక పత్రం విడుదల చేయనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- తుదిరూపు ఇవ్వడంపై నేడు ఉన్నత స్థాయి సమావేశం

హైదరాబాద్ పెన్ పవర్: రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా 'తెలంగాణ రైజింగ్–2047' దార్శనిక పత్రాన్ని విడుదల చేయడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి డిసెంబరు 7కు రెండేళ్లు అవుతుంది. ఈ సందర్భంగా.. ప్రభుత్వం 'ప్రజాపాలన– ప్రజా విజయోత్సవాలు' నిర్వహించ తలపెట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా.. వచ్చేనెల 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించనుంది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న భారత్ ఫ్యూచర్ సిటీలో సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో దీనిని నిర్వహించాలని అధికారులు

-2 లో



# పత్తి, సోయా, మక్కల రైతుల సమస్యలు పరిష్కరించాలి

- నిబంధనలు నడలించి కొనుగోళ్లు జరపాలి
- కేంద్ర మంత్రులకు మంత్రి తుమ్మల లేఖ

హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణలో పత్తి, సోయాబీన్, మొక్కజొన్న కొనుగోళ్లలో ఏర్పడుతున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మొంథా తుపాను, అకాల వర్షాలు, అనిశ్చిత వాతావరణం కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న మూడు పంటల కొనుగోళ్లపై ప్రత్యేక సడలింపులివ్వాలని, లక్షల మంది రైతులకు ఆదుకునేలా నిర్ణయాలు తీసుకోవాలని అభ్యర్థించారు. ఈమేరకు ఆయన కేంద్ర వ్యవసాయ,

-2 లో



# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

- మొదటి పేజి తరువాయి

ప్రాథమికంగా నిర్ణయించారు. ఇక్కడ ప్రభుత్వ స్టాళ్లు, పలు ప్రైవేటు కంపెనీల స్టాళ్లను కూడా ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. 2035 నాటికి తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా వృద్ధి చేయడానికి చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించి అభిప్రాయాలు, సూచనలు, సలహాలు స్వీకరిస్తారు. 8న స్థానిక, జాతీయ, అంతర్జాతీయ నిపుణులతో సమావేశాలు, చర్చలు ఉంటాయి. 9న తెలంగాణ రైజింగ్ 2047 దార్శనిక పత్రాన్ని విడుదల చేస్తారు. భారీగా డ్రోన్ షోను కూడా నిర్వహించనున్నారు. సమ్మిట్ నిర్వహణ, చర్చించాల్సిన అంశాలు, దార్శనిక పత్రానికి తుదిరూపు ఇవ్వడం.. తదితర అంశాలపై దిశా నిర్దేశం చేయడానికి శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులతో సమావేశం కానున్నారు. దేశ, విదేశాలకు చెందిన సుమారు 500 మంది దిగ్గజ పారిశ్రామికవేత్తలు, అంతర్జాతీయ ప్రముఖులు హాజరవుతారని ప్రభుత్వం అంచనా వేస్తోంది. వారికి ఆతిథ్యం, భద్రతా చర్యలపై కూడా ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నారు.

**చైనా౦1 ప్రత్యామ్నాయంగా తెలంగాణ**

తెలంగాణ రైజింగ్ 2047 దార్శనిక పత్రం.. కేవలం ప్రణాళిక కాదని, ప్రపంచ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలబెట్టే సంకల్పమని ప్రభుత్వం భావిస్తోంది. ఇదే విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే పలు వేదికలపై స్పష్టంచేశారు. మూసీ పునరుజ్జీవం నుంచి మొదలై గ్రామీణ తెలంగాణ వ్యవసాయ వికాసం వరకు ఈ విజన్‌లో విస్పష్టంగా ఉండబోతోంది. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడంలో కీలకమైన పలు ప్రతిపాదిత ప్రాజెక్టుల వెనుక ఉన్న ఆలోచన, ఆవిష్కరణ, ఆచరణ మార్గాలను ఈ విజన్ డాక్యుమెంట్ ప్రకటిస్తుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మితమయ్యే భారత్ ఫ్యూచర్ సిటీ... ఆధునిక ప్రపంచానికి గేట్‌వేగా ఏ విధంగా ఉంటుందో ఈ పత్రం వెల్లడిస్తుంది. రీజినల్ రింగ్ రోడ్డు రాష్ట్ర అభివృద్ధికి రాచమార్గంగా ఎలా నిలవబోతోందో విస్పష్టంగా చెప్పనున్నారు. బాపూ ఘాట్ వద్ద నిర్మించే గాంధీ సరోవర్ ప్రాజెక్టు, గ్రీన్ ఫీల్డ్ హైవేలు, డ్రైపోర్టులు, మెట్రో రెండో దశ విస్తరణ ప్రాజెక్టులు, ఔటర్ నుంచి రీజినల్ రింగ్ రోడ్డు మధ్య నిర్మించే రేడియల్ రోడ్లు,
వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలు, హైదరాబాద్-నాగ్‌పుర్, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-విజయవాడ పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుతో తెలంగాణ ముఖ చిత్రాన్ని సమూలంగా మార్చే ప్రణాళికలను ఈ దార్శనిక పత్రంలో పొందుపర్చనున్నారు. చైనా౦1 ప్రత్యామ్నాయంగా తెలంగాణను తయారీ రంగంలో నిలబెట్టాలనేది ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.

**సదస్సులో చర్చించనున్న ముఖ్యాంశాలు**

3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడం.
యువత, మహిళలు, రైతుల సంక్షేమం, ఆర్థిక వృద్ధికి కార్యాచరణ.
కేవలం హైదరాబాద్, పరిసరాలకే పారిశ్రామికాభివృద్ధి పరిమితం కాకుండా.. జిల్లాల్లోనూ పరిశ్రమలను స్థాపించడానికి ప్రభుత్వం అమలుచేయనున్న ప్రణాళికలు.
తెలంగాణ సర్వతోముఖాభివృద్ధిలో జిల్లాల భాగస్వామ్యాన్ని పెంచడం.
అంతర్జాతీయంగా పెట్టుబడుల ఆకర్షణ.
భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా మౌలిక వసతులు సిద్ధం చేయడం.
కాలుష్య రహిత తెలంగాణగా తీర్చిదిద్దడం.
స్పోర్ట్స్ సిటీ ప్రాజెక్టు.. ఫిల్మ్ స్టూడియో, పర్యాటకం, తదితర రంగాలకు సంబంధించిన పెట్టుబడుల ఒప్పందాలు.

## బీసీ రిజర్వేషన్లపై పెదవి విప్పరేం?

- మొదటి పేజి తరువాయి

సుదర్శన్‌రెడ్డి సన్మానసభ గురువారం నిజామాబాద్‌లో జరిగింది. మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ బీసీలను ఏనాడూ పట్టించుకోని భాజపా నేతలు.. దేవుళ్ల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో మరో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పత్తి, సోయా, మక్కల రైతుల సమస్యలు పరిష్కరించాలి

- మొదటి పేజి తరువాయి

రైతు సంక్షేమశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, జౌళిశాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్‌లకు గురువారం లేఖలు రాశారు. "మొంథా తుపాను వల్ల పత్తి పంట దెబ్బతింది. రైతులు నష్టపోకుండా సీసీఐ తేమశాతం 20కి పెంచి కొనేలా ఆదేశాలివ్వాలి. ఎకరానికి 11.74 క్వింటాళ్ల మేరకు పత్తి రాష్ట్రంలో పండగా.. సీసీఐ 7 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేసే నిబంధన తేవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.
రాష్ట్రంలో 3,66 లక్షల ఎకరాల్లో సోయాబీన్ వేయగా.. వర్షాల వల్ల పంటకు తీవ్రనష్టం వాటిల్లింది. నాఫెడ్ ద్వారా నాణ్యత ప్రమాణాలు సడలించి కొనుగోలు చేయాలి. రాష్ట్రంలో 6.74 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పండించగా... మార్కెట్‌లో ధర క్వింటాకు రూ.1,959కి పడిపోయింది. కేంద్రం ప్రకటించిన మద్దతు ధర రూ.2,400 రావడంలేదు. దీంతో రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా కొనుగోళ్లు చేపట్టింది. ఇప్పటివరకు 14,519 మంది రైతుల నుంచి 48,757 టన్నులను కొన్నది. మొత్తం పంట కొనేందుకు కేంద్రమే చొరవచూపాలి" అని తుమ్మల కోరారు.

## ట్రిపుల్ ఐ.టి.ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- **విద్యార్థులతో ముఖాముఖి**
- **సదుపాయలు, సౌకర్యాలను గురించి ఆరా**
- **ప్రణాళిక బద్ధంగా చదువుతూ లక్ష్య సాధన కు కృషి చేయాలి**
- **బోధన పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్**



**హైదరాబాద్ పెన్ పవర్:**జిల్లాకు తలమానికంలా రాజీ వ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ట్రిపుల్ ఐ.టి) నిలువనుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం ఉదయం కలెక్టర్ స్వయంగా ట్రిపుల్ ఐటీని సందర్శించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇక్కడ చదివే విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను గురించి, భోజన వసతి, విద్యా బోధన, ప్లే గ్రౌండ్, కల్చరల్ యాక్టివిటీస్ గురించి అడిగి తెలుసుకున్నారు. మెస్ లో వంటగదికి వెళ్లి వంటకాలను సైతం పరీక్షించారు. నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ప్రతీరోజు విద్యార్థులకు అందిస్తున్న మెనూ వివరాలను కనుక్కున్నారు. ఆ తరువాత తరగతి గదులను సందర్శించారు. విద్యార్థుల సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ యేడాది ట్రిపుల్ ఐటీలో చేరిన విద్యార్థుల్లో ఎంతమంది ప్రభుత్వ పాఠశాలల నుండి వచ్చింది, వారిలో ఎంతమంది తెలుగు మీడియం బ్యాక్ గ్రౌండ్ నుండి వచ్చిన విషయాన్ని తెలుసుకున్నారు. ఈ ప్రథమ బ్యాచ్ బాగా చదివితే తరువాత వచ్చే బ్యాచ్ లకు ఆదర్శంగా ఉంటుందన్నారు. ఆ తదనంతరం విద్యార్థులతో వివిధ అంశాలపై ముచ్చటించారు. మొబైల్ ఫోన్ల వల్ల కలిగే దుష్ప్రయోజనాలను గురించి వివరించారు. సమయం విలువను గుర్తు చేస్తూ ప్రణాళిక బద్ధంగా చదవాలని, లక్ష్య సాధన కోసం కృషి చేయాలని కలెక్టర్ విద్యార్థులకు ఉద్బోధించారు. వీలైనంత త్వరలోనే స్పోర్ట్స్ క్లబ్, కల్చరల్ క్లబ్ లను ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ కి సూచించారు. మంచి పుస్తకాలు, ప్రోత్సాహాన్నిచ్చే సినిమాల పేర్లు చెబుతానన్నారు. వాటిని ప్రొజెక్టర్ ద్వారా పిల్లలకు ప్రదర్శించాలని కలెక్టర్ కోరారు. ప్లే గ్రౌండ్ శుభ్రం కొరకు మున్సిపల్ అధికారులను ఆదేశిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కూకట్ పల్లి భాగ్యనగర్ లో మద్యం షాపుకు వ్యతిరేకంగా ఆందోళన

**హైదరాబాద్ పెన్ పవర్:**కూకట్ పల్లి భాగ్యనగర్ కాలనీలో తమ కాలనీలో మద్యం షాపు వద్దంటూ మహిళలు కాలనీవాసులు రోడెక్కారు. భాగ్యనగర్ కాలనీలో కెపిహెచ్ఇ మెట్రో స్టేషన్ ఆనుకునిఉన్న కాంప్లెక్స్ లో మద్యం దుకాణం వల్ల తమకు తీవ్ర ఇబ్బందులు జరుగుతున్నాయని మహిళలు ఆందోళన చేపట్టారు. గురువారం కాలనీవాసులు మహిళలు అందరూ కలిసి రోడ్డుపై ప్రదర్శన నిర్వహించి నడిరోడ్డుపై టెంట్ హౌస్ వేసుకొని ధర్నా నిర్వహించారు.తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నిరసనకారులు మాట్లాడుతూ ఇక్కడ షాపు వద్దంటూ కోర్టుకి అలాగే పోలీసుల వద్దకు ప్రజాప్రతినిధుల వద్దకు వెళ్లినప్పటికీ అందరూ హామీలు ఇచ్చారు తప్పితే షాపును తీయడం లేదని అన్నారు. ఈ మందు బాబులు
ఇక్కడ తిష్ట వేయటంతో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఎదుర్కొంటున్నామని వాపోయారు. తమకు న్యాయం చేయాలంటే ఎవరిని సంప్రదించాలో కూడా అర్థం కాని పరిస్థితిలో తామున్నామని అన్నారు. మహిళలు, పిల్లలు ఇటువైపు ఈ రోడ్డు కూడా వెళ్లడానికి భయపడుతున్నారని మందుబాబులు తమను రకరకాలుగా వేధిస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా తమ వినతిని మన్నించి ఈ షాపు ఇక్కడ ఏర్పాటు చేయకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# వీధి కుక్కల నివారణలో ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్ళాలి..



**హైదరాబాద్ పెన్ పవర్:**సుప్రీంకోర్టు వీధి కుక్కల కాటుతో ప్రజలను, విద్యార్థులను కాపాడేందుకు పలు అంశాలను, సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ప్రకారం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న ఈరోజు పురపాలక సంఘం కార్యాలయంలో పలు ప్రభుత్వ,, ప్రైవేటు సంస్థలు,శాఖలతో పాటు, వివిధ ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో,పాఠశాలలకు సంబంధించిన ప్రతినిధులతో పాటు శానిటేషన్ అధికారులు,పశు సంవర్ధక శాఖ డాక్టర్ ఎస్.సి. వెంకట సుబ్బారెడ్డి సాయి సంచాలకులు తోపాటు మున్సిపల్ కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇదివరకు కొన్ని రాష్ట్రాల నుండి కుక్కల ద్వారా ప్రజలను రక్షించాలని పలు రాష్ట్రాల నుండి సుప్రీంకోర్టును ఆశ్రయించి ప్రజలు కోరినటువంటి నేపథ్యంలో సుప్రీంకోర్టు సుదీర్ఘ చర్చల అనంతరం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రాలలో జంతు ప్రేమికులను దృష్టిలో ఉంచుకొని కుక్కల ద్వారా ప్రజలపై జరుగుతున్న దాడులను ఏ విధంగా రూపుమాపాలి వాటిని ఏ విధంగా సంరక్షిస్తూ ఎలాంటి కార్యక్రమాల ద్వారా వీధి కుక్కల దాడుల నుండి ప్రజలు రక్షించే కార్యక్రమాలపై మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం వీధి కుక్కల దాడులలో ప్రజల ప్రాణాలు పోతున్నందువల్ల, వీధి కుక్కల దాడులలో చాలామంది రాబిస్ బారిన పడి ప్రాణాంతక ర్యాబిస్ వ్యాధులతో జీవితాంతం బాధపడుతున్నారని ఈ నేపథ్యంలో వీధి కుక్కలను పట్టుకుని పోయి వాటి శస్త్ర చికిత్స అందులో భాగంగా రూల్స్ ఏవైతే ఉన్నాయో స్ట్రెన్ ఆన్ కంట్రోల్స్,ఎ.బి.సి ఆపరేషన్స్, ఏ.ఆర్.వి కి సంబంధించిన విషయాలను ఏ విధంగా అమలు చేయాలో అనేటువంటి అంశాలను సుప్రీంకోర్టు సుదీర్ఘ చర్చల అనంతరం ఇచ్చిన ఆదేశాలను విడతలవారీగా అమలుపచ్చే విధంగా వాటిపై ఎలాంటి చర్యలు చేపట్టాలి విషయాలపై మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న అందరితో చర్చించి వాటిపై తమ పురపాలక సంఘం నుండి సహాయ సహకారలను అందించేందుకు పురపాలక సంఘం నుండి సిద్ధంగా ఉన్నామని తమకు అందరూ కూడా సహకరించాలని ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న.వీధి కుక్కల పోషణ వీధి కుక్కలు వాటిని పాఠశాల ప్రాంగణాల్లో లేకుండా చూసుకోవడం అంటే మిగిలిన కూరలు అన్నము ఫుడ్ ఐటమ్స్ వారి పాఠశాల ప్రాంగణంలో లేకుండా చేసుకోవడం వారు ఒక నోడల్ అధికారిని నియమించుకొని పురపాలక సంఘ తో సమన్వయం చేసుకొని నిరంతరం మున్సిపాలిటీ వారు కూడా పాఠశాలలను తనిఖీ చేస్తూ సుప్రీంకోర్టు వారి ఆదేశాల మేరకు వీధి కుక్కలు పశువులపై నిరంతరం నిబంధనలు పాటించాలని రెండు వారాల లోపల వాటి ప్రహరి గోడలు లేదా మెస్సులు వేయించుకొని వీధి కుక్కలు పాఠశాల ప్రాంగణంలోకి రాకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది.

# నరసరావుపేట లో ఎమ్మార్పీఎస్ ముఖ్యుల సమావేశం




**హైదరాబాద్ పెన్ పవర్:**నరసరావుపేట పట్టణం టౌన్ హాల్లో నవంబర్ 17న చలో ఢిల్లీ, దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పల్నాడు జిల్లా జిల్లా, అధ్యక్షులు %మీరా% కనుమూరి కోటేశ్వరావు మాదిగ చిరుగూరి నాగరాజు మాదిగ %వీరా% నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి, మల్లవరపు బాబు మాదిగ %మీరా
%పల్నాడు జిల్లా సీనియర్ నాయకులు ఈ సమావేశంలో పాల్గొని వీళ్ళు హాజరై మాట్లాడుతూ,సీజే పై జరిగిన దాడికి నిరసనగా విశ్వాసాలు, ధర్మాల పేరుతో విద్వేషాన్ని నింపుకొని రాజ్యాంగాన్ని, చట్టాలను గౌరవించకుండా చేస్తున్న దాడులు, జరుగుతున్న వివక్షతను ఎదుర్కోవడం కోసం ఈనెల 17న జరిగే ఛలో ఢిల్లీకి తరలిరావాలి వారు పిలుపునిచ్చారు.

ఏ ఢిల్లీలో దాడి జరిగిందో, ఎక్కడైతే అవమానం చేశారో అక్కడే ఆత్మగౌరవ ప్రదర్శన చేద్దాం.. దాడి జరిగిన తర్వాత స్పందించాల్సిన రాజ్యాంగ వ్యవస్థలు తమ స్వతంత్రతను కోల్పోయి మౌనం వహిస్తున్న తరుణంలో న్యాయం కోసం, మన ఆత్మగౌరవం కోసం, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడడం కోసం, న్యాయ వ్యవస్థ స్వతంత్రతను, గౌరవాన్ని నిలబెట్టడం కోసం

దేశం మొత్తం మనవైపు చూసేలా పోరాటం చేద్దాం అని పిలుపునిచ్చారు.మహాజన నేత , MRPS అధినేత మన మందకృష్ణన్న పిలుపునందుకొని దేశంలో రాజ్యాంగం ప్రబోధించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ, లింగ సమానత్వాన్ని కోరుకునే శక్తులకు ఒక దిక్సూచిలా కనపడేలా చేద్దాం రండి ఢిల్లీకి యువతరాన్ని వెంటబెట్టుకుని రండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో
రాములు మాదిగ, పల్నాడు జిల్లా జిల్లా MSP అధికార ప్రతినిధి, రమేష్ మాదిగ, మక్కిన పుట్టయ్య మాదిగ msp రొంపిచర్ల మండల ఇన్చార్జి బూదాల కిరనో మాదిగ mspపట్టణ ప్రధాన కార్యదర్శి చరణ్ మాదిగ mspపట్టణ టౌన్ అధ్యక్షులు చిట్టి మాదిగ మరిదాసు మాదిగ పట్టెపు కొండా మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిభట్ల మున్సిపాలిటీ ఏసీబి దాడులు

**ఏసీబి వలలో చిక్కిన టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వరప్రసాద్**

**75 వేల లంచం తీసుకుంటూ ఏసీబి చిక్కిన వరప్రసాద్**

**రంగారెడ్డి: పెన్ పవర్:**రంగారెడ్డి జిల్లా అధిబట్ల మున్సిపల్ ఆఫీస్ లో ఏసీబీ సోదాలు జరిపింది. ఆధిబట్ల మున్సిపల్( టిపిఓ) ,టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వర ప్రసాద్, అసిస్టెంట్ వంశీలు ఒక ఇల్లు పర్మిషన్ విషయంలో ఆనంద్ అనే వ్యక్తి నుండి 75 వేల రూపాయలు తీసుకుంటుండగా పక్క సమాచారంతో ఏసీబీ రైడింగ్ ,చేసి పట్టుకుంది. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఆఫీస్ లో ఏసీబీ సోదాలు జరిగాయి.

# తాండూరులో నకిలీ నోట్ల తయారీ ముఠా గుట్టురట్టు

**హైదరాబాద్ పెన్ పవర్:**పట్టణాన్ని కేంద్రంగా చేసుకొని నకిలీ కరెన్సీ నోట్లను ముద్రించి చలామణి చేస్తున్న గ్యాంగ్‌ను సౌత్ వెస్ట్ జోన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో మొత్తం 8 మంది నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సౌత్ జోన్ పోలీస్ కమిషనర్ చంద్రమోహన్ తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో కస్తూరి రమేష్ బాబు, అబ్దుల్ వహీద్, మొహమ్మద్ సోహైల్, మొహమ్మద్ ఫహాద్, షేక్ ఇమ్రాన్, ఒమర్ ఖాన్, తహా, సయ్యద్ అల్తమాష్ ఉన్నారు. పోలీసుల ప్రకారం..
ప్రధాన నిందితుడు కస్తూరి రమేష్ బాబు తన సోదరి కె.రామేశ్వరి సహాయంతో తాండూరులోని తన ఇంట్లో నకిలీ నోట్ల ముద్రణ యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. తాండూరు కోకట్ రోడ్‌లోని నివాసం వద్ద అవసరమైన స్కానర్, కంప్యూటర్, ప్రింటర్, మరియు బాండ్ పేపర్ వంటి సామాగ్రిని సేకరించి నకిలీ నోట్ల తయారీకి ఉపయోగించేవారు. నకిలీ నోట్ల తయారీ విధానం ఇలా ఉంది.. ముందుగా అసలు కరెన్సీ నోట్ల ముందు, వెనుక భాగాలను స్కానర్ ద్వారా స్కాన్ చేసి, ఆ చిత్రాలను ఫోటోషాప్ సాఫ్ట్‌వేర్ ద్వారా సవరణలు చేసి, కరెన్సీ పరిమాణానికి సరిపోయేలా సర్దుబాటు చేసేవారు. తరువాత వాటిని జేకే బాండ్ పేపర్‌పై ముద్రించి, బ్లేడ్ సహాయంతో అసలు నోట్ల సైజ్‌కి కట్ చేసేవారు. ఈ నకిలీ నోట్లను మార్కెట్లో చలామణి చేయాలని యత్నిస్తుండగా పోలీసులు గోప్య సమాచారం ఆధారంగా దాడి చేసి ముఠాను పట్టుకున్నారు.

# ఏసీబీ పేరిట సబ్ రిజిస్టర్ కు టోకరా

**హైదరాబాద్ పెన్ పవర్:**పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు సబ్ రిజిస్టర్ సబ్బిత శ్రీనివాసులు సైబర్ నేరగాళ్లు ఏసీబీ పేరుతో బెదిరించి రెండు లక్షల కొట్టేశారు. మరో లక్ష రూపాయలు కోసం డిమాండ్ చేయటంతో అనుమానం వచ్చిన సబ్ రిజిస్టర్ మొగల్తూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.. దీంతో బెదిరించింది సైబర్ నేరగాళ్లు బురిడీ కొట్టించారని నిర్ధారించుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బుధవారం ఉదయం సబ్ రిజిస్టర్ శ్రీనివాస్ కు ఏసీబీ పేరుతో సైబర్ నేరగాళ్లు ఫోన్ చేశారు. నీ మీద అనేక అవినీతి ఆరోపణలు వస్తున్నాయని మేము రాకుండా ఉండాలంటే మూడు లక్షలు మా అకౌంట్లో వేయాలని కాల్ చేశారు. దీంతో శ్రీనివాస్ భయపడి ముందుగా రెండు లక్షలు ఫోన్ పే చేశాడు .అయినప్పటికీ కేటుగళ్ళు విడిచి పెట్టలేదు. మిగిలిన లక్ష రూపాయలు అకౌంట్లో వెయ్యాలంటే పట్టు పట్టడంతో అనుమానం వచ్చిన సబ్ రిజిస్టర్ మొగల్తూరు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు బ్యాంక్ అకౌంట్, సెల్ ఫోన్ నెంబర్ ఆధారంగా దర్యాప్తు చేపట్టారు

# రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి నగర పర్యటనకు విస్తృత ఏర్పాటు

- సి.ఎస్ రామకృష్ణారావు



**హైదరాబాద్ పెన్ పవర్:**
ఈ నెల 16వ తేదీన ఉప రాష్ట్రపతి, 21 తేదీన రాష్ట్రపతి, హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఉన్నతాధికారులను ఆదేశించారు. డా.బీ.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఉన్నతాధికారులతో సమావేశమై ఏర్పాట్లను సమీక్షించారు.

సంబంధిత విభాగాల అధికారులు సమన్వయం చేసుకోని, ఆయా డిపార్ట్ మెంట్ల వారీగా నోడల్ ఆఫిసర్ ను నియమించి నిబంధనల ప్రకారం తగు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.

ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ ఈ నెల 16వ తేదీన మధ్యాహ్నం బేగంపేట్ ఎయిర్ పోర్టు కు చేరుకుంటారని తదనంతరం రాజ్ భవన్ లో స్వల్ప విశ్రాంతి, గవర్నర్ హై టీ లో పాల్గొని, తరువాత రామోజీ ఫిల్మ్ సిటీ లో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. రాత్రి 8.00 గంటలకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి న్యూఢిల్లీకి బయలుదేరుతారని అధికారులు పేర్కొన్నారు. బ్లూ బుక్, వివిఐపి ప్రొటోకాల్ మాన్యువల్ ప్రకారం తగు భద్రతా, ట్రాఫిక్ నిర్వహణ, బందోబస్త్ ప్రణాళికను పోలీస్ శాఖ రూపొందించుకోవాలని అధికారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా వివిఐపిలకు తగు భద్రతా ఏర్పాట్లు చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. జి.ఎ.డి., ఫైర్ సర్వీస్, రోడ్లు, భవనాలు, వైద్యారోగ్య, మున్సిపల్, ఇంధన, బి.ఎస్.ఎన్,ఎల్, హార్టి కల్చర్ విభాగాలు నిర్దేశించిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 21 తేదీన మధ్యాహ్నం బేగంపేట్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. స్వల్ప విరామం కోసం రాజ్ భవన్ లో బస చేసి, తరువాత రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన భారతీయ కళా మహోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. రాత్రి రాజ్ భవన్ లో బస చేసి 22వ తేదీ ఉదయం పుట్టపర్తి పర్యటనకు బయలుదేరుతారని అన్నారు.

రెండు కార్యక్రమాలలో అన్ని సంబంధిత డిపార్టుమెంట్ అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా ప్రతి ఏర్పాటును స్వయంగా పర్యవేక్షించాలని, ప్రస్తుత పరిస్థితులల్లో భద్రతా పరంగా మరింత శ్రద్ధతో ఏర్పాట్లు చేయాలని సీఎస్ కోరారు.

రామోజీ ఫిల్మ్ సిటీ లో కార్యక్రమ నిర్వహణకు సంబంధిత నిర్వహకులు ఉప రాష్ట్రపతి కార్యాలయం అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకొని తగు ఏర్పాట్లు చేయాల్సిందిగా కోరారు. రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్లు ఏర్పాట్లపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని కోరారు. రాజ్ భవన్లో ఏర్పాట్లు, సన్నద్ధతపై తగు చర్యలు తీసుకోవాలని రాజ్ భవన్ జాయింట్ సెక్రెటరీని కోరారు. మిలటరీ, ఏయిర్ పోర్టు అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రెండు కార్యక్రమాలలో ప్రోటోకాల్, భద్రత ఏర్పాట్లు సజావుగా ఉండాలని, కార్యక్రమానికి ముందు రోజున ఏఎస్ఎల్, ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ నిర్వహించాలని అధికారులను కోరారు.ఈ సమీక్షా సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పొలిటికల్ కార్యదర్శి రఘునందన్ రావు, అదనపు డిజిపిలు విజయ్ కుమార్, మహేష్ భగవత్,జీహెచ్ఎంసి కమీషనర్ ఆర్.వి.కర్ణన్, అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ %జష్ట్ర%. ప్రియాంక, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా కలెక్టర్లు, ప్రొటోకాల్ డైరెక్టర్ శివలింగయ్య, రామోజీ ఫిల్మ్ సిటీ ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఢిల్లీ పేలుళ్లు..వెలుగులోకి విస్తుపోయే నిజాలు

**హైదరాబాద్ పెన్ పవర్:**ఢిల్లీలోని ఎర్రకోట పేలుడు కేసులో కొత్త సీసీటీవీ ఫుటేజ్ బయటకు వచ్చింది, దీనిలో ఉగ్రవాది డాక్టర్ మహ్మద్ ఉమర్ నబీని బదర్పూర్ బోర్డర్ టోల్ ప్లాజా నుంచి ఢిల్లీలోకి ప్రవేశిస్తున్నట్లు స్పష్టంగా చూడవచ్చు. వీడియోలో ఉమర్ పదేపదే కెమెరా వైపు చూస్తున్నాడు. కారు వెనుక సీటులో ఒక పెద్ద బ్యాగ్ ఉంది. భద్రతా సంస్థల ప్రకారం, ఇదే తెల్లటి హ్యుందాయ్ i20 (HR 26 CE 7674) కారు తరువాత ఎర్రకోట సమీపంలో పేలుడుకు గురైంది.బదర్పూర్ బోర్డర్ నుంచి ఢిల్లీలోకి ప్రవేశించిన ఉగ్రవాది ఉమర్నవంబర్ 10 ఉదయం 8 గంటల 2 నిమిషాలకు ఉమర్ కారు బదర్పూర్ టోల్ ప్లాజా గుండా వెళుతున్నట్లు కనిపించింది. ఫుటేజ్లో కారు టోల్ బూత్లో ఆగుతుంది. ఉమర్ మాస్క్ ధరించి ఉన్నాడు. కెమెరా వైపు చాలాసార్లు చూస్తాడు. అతను టోల్ చెల్లించడానికి చేయి బయటకు తీస్తాడు, ఈ సమయంలో అతను చాలా అప్రమత్తంగా కనిపించాడు.మసీదు, కన్నాట్ ప్లేస్లో తిరుగుతున్న ఉమర్ కనిపించాడువిచారణలో పేలుడుకు కొన్ని గంటల ముందు ఉమర్ పాత ఢిల్లీలోని ఫైజ్–ఎ–ఇలాహి మసీదుకు వెళ్ళినట్లు తేలింది. ఇక్కడ అతను దాదాపు 10 నిమిషాలు ఉన్నాడు. కెమెరాలో అతని ముఖం స్పష్టంగా కనిపించింది.దీని తరువాత, నవంబర్ 10 మధ్యాహ్నం 2 గంటల 5 నిమిషాలకు ఉమర్ %ఱ%20 కారు కన్నాట్ ప్లేస్, ఔటర్ సర్కిల్లో కనిపించింది. ఈ ప్రదేశం పార్లమెంట్ భవనం నుంచి కేవలం 3 కిలోమీటర్ల దూరంలో ఉంది. పోలీసుల ప్రకారం, పేలుడుకు ముందు ఉమర్ ఈ కారుతో అనేక ప్రాంతాల్లో తిరిగాడు. అతను కొన్నిసార్లు మసీదుకు, కొన్నిసార్లు మార్కెట్కు, మరికొన్నిసార్లు పార్కింగ్ ఏరియాకు వెళ్ళాడు.



ఎర్రకోట పార్కింగ్ వీడియోపేలుడుకు కొద్దిసేపటి ముందు ఫుటేజ్ ఎర్రకోట పార్కింగ్ ఏరియాలో ఉంది. సాయంత్రం 6 గంటల 22 నిమిషాలకు కారు పార్కింగ్ టోల్ బూత్లో క్యూలో ఉంది. ఉమర్ కిటికీలోంచి చేయి తీసి పార్కింగ్ స్లిప్ తీసుకున్నాడు. వీడియో నుంచి అతను ఎవరికీ అనుమానం రాకుండా ఉండటానికి పూర్తిగా సాధారణంగా ప్రవర్తించడానికి ప్రయత్నిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది.అత్యంత భయంకరమైన ఫుటేజ్ ఎర్రకోట మెట్రో స్టేషన్ సిగ్నల్ నుంచి వచ్చింది. సాయంత్రం 6 గంటల 51 నిమిషాలకు సిగ్నల్ గ్రీన్ కాగానే %ఱ%20 కారులో పెద్ద పేలుడు జరిగింది. మంటలు చెలరేగాయి. చుట్టుపక్కల కార్లు దెబ్బతిన్నాయి. ఈ పేలుడులో 12 మంది మరణించగా, 30 మందికి పైగా గాయపడ్డారు. పేలుడు కారణంగా సమీపంలోని సీసీటీవీ కెమెరాలు కూడా ధ్వంసమయ్యాయిDNA నివేదిక ఉమర్ మరణానికి రుజువును నిర్ధారించిందిపేలుడు తరువాత కారు శిధిలాల నుండి ఉమర్ దంతాలు, ఎముకలు, రక్తం మరకలున్న బట్టలు మరియు కాలి భాగాలు లభించాయి. విచారణలో, వాటి DNA అతని తల్లి నమూనాతో సరిపోయింది, పేలుడు సమయంలో ఉమర్ కారులో ఉన్నాడని ఇది నిర్ధారించింది.సీసీటీవీలో ఐదుసార్లు కనిపించిన ఉమర్విచారణలో పేలుడుకు ముందు ఉమర్ కనీసం ఐదుసార్లు సీసీటీవీ కెమెరాలలో కనిపించినట్లు తేలింది, కాని ఆ సమయంలో ఏజెన్సీకి అతనిపై అనుమానం రాలేదు. అతను ఢిల్లీ వీధుల్లో నిర్భయంగా తిరిగాడు. అతను మసీదుకు వెళ్ళాడు, కన్నాట్ ప్లేస్కు చేరుకున్నాడు మరియు చివరకు ఎర్రకోట పార్కింగ్లో మూడు గంటలు కూర్చున్నాడు.

## 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తరువాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**స్థానిక సంస్థల్లో బిసిలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ బిసి జేఏసీ చైర్మెన్ , రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు పోవాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ లతోనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ... హైదరాబాద్ బర్కత్ పురా లో విద్యార్థులతో కలిసి ఆర్ కృష్ణయ్య ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ... 42 శాతం రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం కుల గణన చేపట్టి , చట్టసభలో బిల్లు ఆమోదించిన గవర్నర్ కు పంపించారని గుర్తు చేశారు. అందువల్ల ఎలాంటి న్యాయపరమైన అవరోధాలు ఉండవన్నారు. హైకోర్టులో రిజర్వేషన్ల బిల్లు పై ప్రభుత్వం సమర్ధవంతమైన న్యాయవాదులను పెట్టి , వాదించాలని కోరారు. 42 శాతం రిజర్వేషన్లపై న్యాయస్థానంలో గెలుస్తారని ఆర్ కృష్ణయ్య ధీమా వ్యక్తం చేశారు.

## చైతన్యపురి పరిధిలో విషాద ఘటన గ్యాస్ లీక్ చేసి వివాహిత ఆత్మహత్యాయత్నం



**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్లోని చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ ఘటన చోటుచేసుకుంది.
ద్వారకాపురి కాలనీలో వుంటున్న ప్రవీణ్ రెడ్డి. భార్య ప్రతిభ లకు 2010లో వివాహం అయింది. ఎనిమిదవ తరగతి చదువుతున్న కూతురుంది.
ప్రతిభ గ్యాస్ సిలిండర్ను స్వయంగా లీక్ చేసి ఆత్మహత్యాయత్నం చేసింది. దీంతో ఇంట్లో పెద్ద ఎత్తున మంటలు చెలరేగి ఆమె తీవ్రంగా గాయపడింది. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది రెండు ఫైర్ ఇంజన్లతో ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. గాయపడిన మహిళను తొలుత సమీపంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. తరువాత పరిస్థితి విషమించడంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. స్థానికుల సమాచారం ప్రకారం, ఆ మహిళ గతంలో లైజాల్ తాగి ఆత్మహత్యాయత్నం చేసినట్లు, తాజాగా గ్యాస్ సిలిండర్ లీక్ చేసి మరోసారి ప్రాణాలు తీసుకునేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. వైద్యుల సమాచారం మేరకు, ఆమెకు 90 శాతానికి పైగా కాలిన గాయాలు ఉండగా, పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. ప్రస్తుతం ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ప్రమాదానికి గల పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. చైతన్యపురి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## అమ్మవారి విగ్రహం ధ్వంసం

**హైదరాబాద్ పెన్ పవర్:** దుండిగల్ పియస్ పరిధిలోని బహదూర్ పల్లి లో దారుణం జరిగింది. బహదూర్ పల్లిలో గల నల్లపోచమ్మ అమ్మవారి విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసారు. గుడి హుండీ లోని నగదు తో పాటు అమ్మవారి చీరల అపహరణ..నల్లపోచమ్మ తల్లి ఆభరణాలు రోల్డ్ గోల్డ్ అని గ్రహించి గుడి బయటే పడేసారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారిస్తున్నారు.

# మెదక్ ఎంపీ రఘునందన్ రావు అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, పనుల ప్రగతిపై సమీక్ష

**హైదరాబాద్ పెన్ పవర్:**మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, పనుల ప్రగతిపై జిల్లా అభివృద్ధి మరియు పర్యవేక్షణ దిశా సమావేశం ద్వారా సమీక్షించారు.

ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీ మాట్లాడుతూ గత దిశా సమావేశానికి సంబంధించిన యాక్షన్ టేకెన్ రిపోర్ట్, గత ఎంపీల కాలంలో మంజూరైన నిధుల వివరాలు సమర్పించాలని, ఇప్పటికే 17వ లోకసభ పెండింగ్ బకాయిలు చెల్లించడం జరుగుతుందని, 16వ లోకసభ కు సంబంధించిన పెండింగ్ బిల్లుల వివరాలు సమర్పించినట్లయితే పార్లమెంట్లో మాట్లాడి వాటిని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తానని తెలిపారు.

దుబ్బాక నియోజక వర్గంలో 998 రెండు పడక గదుల ఇళ్లు కట్టి ఉన్నాయని, 600 మంది లబ్ధిదారుల ఇళ్లు మంజూరు చేయగా, మిగిలిన ఇళ్లలో ఉంటున్న వారిలో అర్హత ఉన్న వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని అన్నారు. జిల్లాకు మొత్తం 13276 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 11201శాంక్షన్ ఇవ్వడం జరిగిందని, మొదటి విడతలో 10300 ఇళ్లకు నిర్మాణ స్థాయిలవారీగా నిధులు మంజూరయ్యాయని హౌసింగ్ అధికారులు తెలిపారు.

పంచాయితీ రాజ్ శాఖలో 2025 ఆర్థిక సంవత్సరంలో 8 లక్షల చొప్పున 75 అంగన్వాడీ భవనాలు మంజూరు అయ్యాయనీ, సకాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని, అందులో స్థలం సమస్యలు ఉన్నవాటిని కలెక్టర్ పర్యవేక్షించి పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాకు 37 గ్రామపంచాయితీ భవనాలు మంజూరు కాగా అందులో 18 గ్రౌండింగ్ అయ్యాయని అధికారులు తెలుపగా, జిల్లాలో 50 సంవత్సరాలు పూర్తయిన మరియు ఇంకా పూర్తిగా జిపి భవనాలు లేని గ్రామాల వివరాలను, పెండింగ్ ఎంపి లాండ్ వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎంపి లాండ్ నిధులతో ఎక్కడ పనులు మంజూరు అయ్యాయో వాటి వివరాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.



2019-20 నుండి మంజూరై పెండింగ్ లో ఉన్న లోకసభ పనులను వెంటనే పూర్తి చేయాలని, అదేవిధంగా ఇంకా పెండింగ్ లో ఉన్న పనుల పురోగతిపై దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేసేలాచూడాలని, పనులను పూర్తి చేయడంలో గుత్తేదారులు అలసత్వం వహించకుండా హెచ్చరించి పనులు పూర్తి చేసేలా చూడాలని యంపి అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ స్కూల్లలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, జాతీయ రహదారుల విస్తరణ పనులను రైతులు, సాధారణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తక్కువ ఖర్చుతో ఎక్కువ పనులు చేపట్టాలని, గోసాన్ పల్లి సబ్ స్టేషన్ పనులు త్వరితగతిన ప్రారంభించాలని, విద్యుత్ ఘాతంతో ప్రమాదాలకు గురైన బాధితులు, వారి కుటుంబాలకు సహకారం అందించాలని, మల్లన్నసాగర్ ద్వారా దుబ్బాక నియోజకవర్గంలోని చివరి గ్రామాల వరకు కాలువలు, చెరువుల ద్వారా నీళ్లు అందించాలని, పియం సూర్యఘర్ పథకం దుద్దెడ లో అమలు చేసే ప్రణాళికను త్వరగా చేయాలని, జిల్లాలోని చిన్న, వెనుకబడిన పంచాయితీలు, గ్రామాలను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, డ్రాగన్ ఫ్రూట్, అవకాడో లాంటి పంటలను సాగు చేస్తున్న రైతులను ప్రోత్సహించడంతో పాటుగా ములుగు గ్రామంలో వ్యవసాయ క్షేత్రాలను నిర్వహిస్తున్న యువ రైతులను అదర్శంగా చూపి మరికొంత మందిని ప్రోత్సహించాలని సూచించారు. అన్ని మండల కేంద్రాల్లో వార సంతలు నిర్వహించే ప్రాంతాల్లో కమ్యూనిటీ, పబ్లిక్ టూలెట్లను ఏర్పాటు చేయాలని, సందరం క్యాంపు కొరకు వచ్చే బాధితులను సహాయసహకారాలు అందించాలని సూచించారు. దూరప్రాంతాల నుంచి వచ్చే రైతుల ధాన్యం లోడును దించుకోవడంలో మిల్లర్లు రైతులను తరుగు పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని దృష్టికి వచ్చిందని, ఎలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రానికి బయటి రాష్ట్రాల నుంచి చేప పిల్లలను తెచ్చి మత్స్యకారులకు పంపిణీ చేయడం జరుగుతుందని, అలా కాకుండా స్థానికంగా చేప పిల్లల పెంపకం కేంద్రాల ఏర్పాటుకు స్థలాలను గుర్తించాలని, తద్వారా మత్స్యకారులకు నాణ్యమైన తెలంగాణ చేప పిల్లలను అందించగలమని తెలిపారు.

ప్రైవేట్ ఆసుపత్రులపై గట్టి నిఘా పెట్టాలని, ప్రతి ఆసుపత్రిలో ఫైర్ సేఫ్టీ, పార్కింగ్ స్థలాలు లేకుండా నిర్వహిస్తున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కచ్చితంగా ప్రతి ఆసుపత్రిలో రేట్ చార్టులు ఉండేలా చర్యలు తీసుకోవాలని, యంసీహెచ్ లపై పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. గజ్వేల్ ఆసుపత్రిలో పనిచేయని సిబ్బందికి వేతనాలు చెల్లిస్తున్నారని, వాటిని రికవరీ చేయాలని, రోగులకు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సిందిగా సూచిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటుగా అలాంటి వారెవరు ఆసుపత్రి ఆవరణలో లేకుండా కఠినంగా వ్యవహరించాలని, నూతన ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి గజ్వేల్ ఆసుపత్రి నిధుల వివరాలను అందించాలని ఆదేశించారు. లక్ష పైగా కార్మికులు ఉన్నచోట ఈఎస్ఐ ఆసుపత్రి మంజూరు చేస్తారని, వారి వివరాలను సమర్పిస్తే ఈఎస్ఐ ఆసుపత్రి కొరకు ప్రతిపాదనలు పంపిస్తానని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం క్రింద లబ్ది పొందిన లబ్ధిదారులతో సమావేశం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో చేనేత కార్మికుల కోసం అప్రెల్ పార్క్ కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కాటన్ కొనుగోలులో తేమశాతం చూపుతూ రైతులను మిల్లర్లు ఇబ్బందులు గురిచేయకుండా చూడాలని, మిల్లులోపలికి వచ్చిన లారీలపై కవర్లు కప్పే బాధ్యత మిల్లర్లు తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని, ఎక్కడ దళారుల ప్రమేయం లేకుండా కొనుగోలు జరిగేలా చూడాలని అధికారులను యంపీ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ఆయా శాఖల అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, దిశా కమిటీ సభ్యులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కశ్మీర్ ముస్లింలంతా ఉగ్రవాదులు కారు

**హైదరాబాద్ పెన్ పవర్:**

ఢిల్లీలో ఇటీవల జరిగిన బాంబు పేలుడు నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌కు చెందిన వారిపై, ముఖ్యంగా కశ్మీరీ ముస్లింలపై వివక్ష చూపించే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి కశ్మీరీ ముస్లిం ఉగ్రవాది కాదని, ప్రజలందరినీ ఒకే కోణంలో చూడవద్దని ఆయన స్పష్టం చేశారు. కేవలం కొద్దిమంది చేసే తప్పులకు మొత్తం సమాజాన్ని నిందించడం సరికాదన్నారుఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన పేలుడులో 13 మంది మరణించగా, అనేక మంది గాయపడిన సంగతి తెలిసిందే. ఈ దారుణ ఘటనను తీవ్రంగా ఖండించిన ఒమర్ అబ్దుల్లా, అమాయక ప్రజలను ఇంత క్రూరంగా చంపడాన్ని ఏ మతమూ



సమర్థించదని అన్నారు. గురువారం జమ్మూలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."మనం ఒక విషయం గుర్తుంచుకోవాలి. జమ్మూకశ్మీర్‌లోని ప్రతి పౌరుడూ ఉగ్రవాది కాదు, ఉగ్రవాదులతో సంబంధం ఉన్నవాడూ కాదు. శాంతి, సోదరభావాన్ని దెబ్బతీసేది కేవలం కొద్దిమంది మాత్రమే. మనం కశ్మీరీలందరినీ, ప్రతి కశ్మీరీ ముస్లింను ఉగ్రవాదిగా చూస్తే, ప్రజలను సరైన మార్గంలో నడిపించడం కష్టమవుతుంది" అని ఒమర్ వివరించారు. ఈ పేలుడు వెనుక ఉన్న అసలైన దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని, అయితే విచారణ పేరుతో అమాయకులను వేధించవద్దని ఆయన డిమాండ్ చేశారు. ఉగ్రవాద ఘటనల్లో డాక్టర్లు వంటి చదువుకున్న వారు పట్టుబడటంపై అడిగిన ప్రశ్నకు ఒమర్ బదులిస్తూ, "గతంలో మనం యూనివర్సిటీ ప్రొఫెసర్లను ఇలాంటి కేసుల్లో చూడలేదా? చదువుకున్న వారు ఇలాంటి పనుల్లో పాల్గొనరని ఎవరు చెప్పారు? వారు కూడా పాల్గొంటున్నారు" అని అన్నారు.సమయంలో, ఈ ఘటనలో భద్రతా వైఫల్యం జరిగిందని ఒమర్ అబ్దుల్లా పరోక్షంగా ఆరోపించారు. "ఈ పేలుడుతో సంబంధం ఉన్న ఓ డాక్టర్‌ను గతంలో ఉద్యోగం నుంచి తొలగించినట్లు తెలిసింది. ఆ తర్వాత అతనిపై ఎలాంటి విచారణ జరిపారనే విషయం నన్ను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అతనిపై ప్రాసిక్యూషన్ ఎందుకు చేపట్టలేదు?" అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడటంలో కేంద్ర ప్రభుత్వానికి తాము పూర్తిగా సహకరిస్తున్నామని, ఇకముందు కూడా సహకరిస్తామని ఆయన తెలిపారు.

# ఐపీఎల్ క్రీడాకారుడిపై లైంగిక ఆరోపణలు

**హైదరాబాద్ పెన్ పవర్:**ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఒక ఐపీఎల్ క్రీడాకారుడు తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి, అత్యాచారం చేసి దాడి చేశాడని ఒక మహిళా క్రికెటర్ ఆరోపించింది. హైదరాబాద్‌కు చెందిన బాధితురాలు మొదట నోయిడాలోని ఒక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అయితే, ఎటువంటి చర్య తీసుకోకపోవడంతో, ఆమె లక్నో పోలీస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లి సీనియర్ పోలీసు అధికారులను కలిసి న్యాయం చేయాలని కోరింది.బాధితురాలు చెప్పిన ప్రకారం, నోయిడాలోని ఒక పీజీలో యువతి నివసిస్తుంది. మే 2025లో, ఆమె సోషల్ మీడియా ద్వారా ఐపీఎల్ ఆటగాడు విప్రజ్ నిగమ్‌ను కలిసింది. ఇద్దరు మధ్య పరిచయం స్నేహంగా మారి దగ్గరయ్యారు. ఆమెను వివాహం చేసుకుంటానని నమ్మించాడు. జూన్ 2025 నుండి తామిద్దరం సంబంధంలో ఉన్నామని బాధితురాలు పేర్కొంది.జూలై 29, 2025న, నిందితుడు క్రీడాకారిణి తనను నోయిడాలోని సెక్టార్ 135లోని ఒక హోటల్‌కు రప్పించాడని, అక్కడ పెళ్లి చేసుకుంటానని చెప్పి తనపై అత్యాచారం చేశాడని ఆరోపించింది. బాధితురాలు పెళ్లి విషయం గురించి నిలదీసినప్పుడు, ఆమెపై దాడి చేసి హోటల్ నుండి బయటకు తోసివేసాడని మహిళా క్రికెటర్ ఆరోపించింది.మరుసటి రోజు, జూలై 30న ఐపీఎల్ ఆటగాడి స్నేహితురాలిగా తనను పరిచయం చేసుకున్న ఒక మహిళ నుండి తనకు కాల్ వచ్చిందని బాధితురాలు తెలిపింది. ఆ కాల్ చేసిన వ్యక్తి తనను చంపేస్తానని, తన ప్రైవేట్ ఫోటోలు, వీడియోలను బయటపెడతామని బెదిరించారని, ఆ తర్వాత, తెలియని నంబర్ల నుండి అనేక బెదిరింపు కాల్స్ వచ్చాయని బాధితురాలు తెలిపింది. చివరికి బాధితురాలు అక్టోబర్ 13, 2025న నోయిడా పోలీసులకు మొత్తం విషయాన్ని వివరించింది. అయితే, ఎటువంటి చర్య తీసుకోకపోవడంతో, ఆమె లక్నో పోలీసు ప్రధాన కార్యాలయానికి వెళ్లి దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను కోరింది.దీంతో అదే ఐపీఎల్ క్రీడాకారిణి నవంబర్ 8, 2025న బారాబంకి పోలీస్ స్టేషన్‌లో మహిళా క్రికెటర్‌పై బ్లాక్‌మెయిల్, బెదిరింపుల కేసు దాఖలు చేయడంతో కేసు కొత్త మలుపు తిరిగింది. రెండు పార్టీలు ఇప్పుడు ఒకరిపై ఒకరు తీవ్రమైన ఆరోపణలు చేసుకుంటున్నారు. పోలీసు వర్గాల సమాచారం ప్రకారం, ఇద్దరిని విచారిస్తున్నామని, ఎలక్ట్రానిక్ ఆధారాలు సేకరిస్తున్నామని చెప్పారు. వాస్తవాలు ధృవీకరించిన తర్వాతే తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు చెబుతున్నారు.

# మరి కాసేపట్లో జూబ్లీహిల్స్ కౌంటింగ్..

## 58 మంది అభ్యర్థుల కోసం 42 టేబుళ్లు

**హైదరాబాద్ పెన్ పవర్:**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ 48.49 శాతంగా నమోదైంది. అత్యధికంగా రహ్మత్‌నగర్, బోరబండ డివిజన్లు పోలింగ్‌లో కీలకంగా మారాయి. శుక్రవారం, నవంబర్ 14) ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియంలో ఈ కౌంటింగ్ జరుగుతుంది. మొదట పోస్టల్ బ్యాలెట్లను లెక్కించి.. ఆ తర్వాత 407 కేంద్రాల ఓట్లను 10 రౌండ్లలో పూర్తి చేస్తారు. మొత్తం 58 మంది అభ్యర్థుల కోసం 42 టేబుళ్లను ఏర్పాటు చేశారు. కేంద్రం వద్ద పటిష్ట భద్రత, 144 సెక్షన్ అమల్లో ఉంటుంది.జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియ మొత్తంగా 48.49 శాతం నమోదు చేసుకుంది. ఈ తక్కువ పోలింగ్ శాతం ఏ పార్టీకి లాభిస్తుందనే ఉత్కంఠ కొనసాగుతుండగానే.. నియోజకవర్గంలో అత్యధిక పోలింగ్ నమోదైన ప్రాంతాలే గెలుపు గుర్రాన్ని నిర్ణయించబోతున్నాయని కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.పోలింగ్‌లో అత్యంత ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. మొత్తం 407 కేంద్రాలలో 34 కేంద్రాల్లో 60 శాతానికిపైగా.. 192 కేంద్రాల్లో 50 శాతానికిపైగా పోలింగ్ నమోదైంది. ఈ కేంద్రాల్లోనే అధిక ఓటర్లు ఉండటం వల్ల, ఇక్కడ ఎక్కువ ఓట్లు సాధించిన పార్టీనే విజయాన్ని సొంతం చేసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గణాంకాల ప్రకారం.. అత్యధిక పోలింగ్ నమోదైన ప్రాంతాలు ఇలా




ఉన్నాయి.రహ్మత్‌నగర్ డివిజన్ లో .. ఇక్కడి 73 కేంద్రాల్లో 50 శాతం కంటే ఎక్కువ పోలింగ్ నమోదైంది. ఈ డివిజన్‌లోని 15 కేంద్రాల్లో 60 శాతానికి పైగా పోలింగ్ నమోదు కావడం కీలకం. బోరబండ డివిజన్ లో.. 47 కేంద్రాలు 50 శాతం కంటే ఎక్కువ ఓటింగ్ నమోదు చేశాయి, 13 కేంద్రాల్లో 60 శాతం దాటింది. ఎర్రగడ్డలో 30 కేంద్రాల్లో 50 శాతం కంటే ఎక్కువ.. 3 కేంద్రాల్లో 60 శాతం కంటే ఎక్కువ పోలింగ్ నమోదైంది.దీనికి విరుద్ధంగా.. వెంగళరావునగర్, యూసుఫ్‌గూడ డివిజన్లలోని కాలనీ ప్రాంతాలు, ముఖ్యంగా ధనిక వర్గాలు నివసించే ప్రాంతాలు అత్యల్పంగా ఓటు వేశాయి. ఉదాహరణకు.. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఓటేసిన 217వ కేంద్రంలో అత్యల్పంగా 28.61 శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. ఇక్కడ పోలీసులు, అద్దెకు ఉండే ఓటర్లు నివాసాలు మారడం వల్ల ఓటింగ్ తగ్గింది. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఓటేసిన 290వ కేంద్రంలో 32.82 శాతం, భాజపా అభ్యర్థి దీపక్‌రెడ్డి ఓటేసిన 301వ కేంద్రంలో 41.86 శాతం పోలింగ్ నమోదైంది. అత్యధికంగా బోరబండ రాజ్‌నగర్లోని 334వ కేంద్రంలో 72.78 శాతం పోలింగ్ నమోదైంది. ఎగ్జిట్ పోల్స్‌తో సంబంధం లేకుండా, ఈ గణాంకాల ఆధారంగానే అభ్యర్థులు గెలుపుపై లెక్కలు వేసుకుంటున్నారు.ఓట్ల లెక్కింపు రేపు (శుక్రవారం, నవంబర్ 14) ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుంది. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియంలోని డీఆర్సీ సెంటర్‌లో కౌంటింగ్ జరుగుతుంది. మొదట ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్లను లెక్కించడం ప్రారంభిస్తారు. మొత్తం 407 పోలింగ్ కేంద్రాల ఓట్ల లెక్కింపునకు, బరిలో ఉన్న 58 మంది అభ్యర్థులను దృష్టిలో ఉంచుకుని 42 టేబుళ్లను ఏర్పాటు చేశారు. మొత్తం లెక్కింపు 10 రౌండ్లలో పూర్తి కానుంది. ఫలితాలను ఎప్పటికప్పుడు ఈసీ వెబ్‌సైట్‌తో పాటు మీడియా కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ స్క్రీన్లపై ప్రదర్శిస్తారు. లెక్కింపు కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా 250 మంది పోలీసులు, 15 ప్లాటూన్ల సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు.

# సౌకర్యాలు లేకుండా ధరలు పెంచుతారా..బండి ఆగ్రహం

**హైదరాబాద్ పెన్ పవర్:**కొండగట్టు దేవస్థానంలో ఆర్జిత సేవా రుసుంను భారీగా పెంచడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొండగట్టు ఆలయంలో కనీస సౌకర్యాల్లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, సౌకర్యాల మీద దృష్టి సారించాల్సిన అధికారులు, వాటిని విస్మరించడమే కాకుండా ఆర్జిత సేవా రుసుం పేరుతో అడ్డగోలుగా ధరలు పెంచడమేంటని ప్రశ్నించారు. ఉదయం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ దేవాదాయ శాఖ అధికారులతో ఫోన్ మాట్లాడుతూ కొండగట్టులో ఆర్జిత సేవా రుసుం పెంపుపై అసహనం వ్యక్తం చేశారు. “కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తులకు కనీస సౌకర్యాల్లేవు. తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ టైంలో కనీస సౌకర్యాలపై దృష్టి సారించకుండా అడ్డగోలుగా ఆర్జిత సేవా రుసుంను పెంచడమేంటి?”అని ప్రశ్నించారు. తక్షణమే ఆర్జిత సేవా రుసుంను తగ్గించాలని సూచించారు. అట్లాగే కొండగట్టు దేవస్థానంలో కనీస సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టి భక్తులకు ఇబ్బందులను తొలగించాలని కోరారు.

# ఆల్ ఫల్హా వర్సిటీకి నోటీసులు

**హైదరాబాద్ పెన్ పవర్:**ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు బాంబు పేలుడు ఘటనలో అల్ ఫలా విశ్వవిద్యాలయానికి చెందిన కొందరు వైద్యులు అనుమానితులుగా ఉండటంతో ఈ విశ్వవిద్యాలయం వార్తల్లో నిలిచింది. ఈ నేపథ్యంలోనే, నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (న్యాక్) ఈ విశ్వవిద్యాలయానికి షోకాజ్ నోటీసులు జారీ చేసింది.అల్ ఫలా విశ్వవిద్యాలయం తమ వెబ్‌సైట్‌లో గుర్తింపునకు సంబంధించి తప్పుడు సమాచారం పొందుపరిచినందుకు న్యాక్ ఈ చర్య తీసుకుంది.న్యాక్ గుర్తింపు లేకుండా, లేదా అక్రిడేషన్ కోసం దరఖాస్తు చేసుకోకుండానే, అల్ ఫలా విశ్వవిద్యాలయం తమ కళాశాలకు గుర్తింపు ఉన్నట్లుగా వెబ్‌సైట్‌లో బహిరంగంగా ప్రదర్శించిందని, ఇది పూర్తిగా తప్పని న్యాక్ తన నోటీసుల్లో పేర్కొంది. ఈ చర్య ప్రజలను, ముఖ్యంగా తల్లిదండ్రులను, విద్యార్థులను తప్పుదారి పట్టించడమేనని తెలిపింది.హర్యానాలోని ఫరీదాబాద్ జిల్లా, ధౌజ్ గ్రామంలో 76 ఎకరాల్లో అల్ ఫలా విశ్వవిద్యాలయం విస్తరించి ఉంది. హర్యానా ప్రైవేటు యూనివర్సిటీల చట్టం కింద ఇది ఏర్పాటైంది. 1997లో ఇంజినీరింగ్ కాలేజీగా మొదలైన ఈ సంస్థ, 2013లో యూజీసీకి చెందిన న్యాక్ నుంచి ‘ఏ’ గ్రేడ్ అందుకుందని కొన్ని మీడియా కథనాలు పేర్కొన్నాయి.రాష్ట్ర ప్రభుత్వం 2014లో దీనికి విశ్వవిద్యాలయ హోదా కల్పించింది. ఈ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా 2019లో అల్ ఫలా మెడికల్ కాలేజీని ఏర్పాటు చేశారు. తమది గుర్తింపు పొందిన విద్యా సంస్థ అని విశ్వవిద్యాలయం విడుదల చేసిన ప్రకటనలో కూడా పేర్కొంది. ఈ నేపథ్యంలో న్యాక్ నుంచి నోటీసులు రావడం గమనార్హం.

# ఒక్కరోజే రూ. 3 వేలు పెరిగిన4 బంగారం ధర, రూ.10 వేలు పెరిగిన వెండి




**హైదరాబాద్ పెన్ పవర్:** బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి. హైదరాబాద్ నగరంలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల బంగారం ధర ఒక్కరోజులో రూ. 3 వేలకు పైగా పెరిగి రూ. 1,31,500కు చేరింది. 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1,17,000 పైన పలుకుతోంది. కిలో వెండి ధర ఒక్కరోజులో రూ. 10 వేలకు పైగా పెరిగి రూ. 1,71,300కు చేరుకుంది. ఇటీవలి కాలంలో దాదాపు స్థిరంగా ఉన్న బంగారం ధరలు, తాజాగా మరోసారి పెరుగుతూ ఉండడం గమనార్హం.అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 4,200 డాలర్లను దాటి 4,218 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. వెండి ఔన్సు ధర 54.10 డాలర్ల వద్ద కొనసాగుతోంది.అమెరికా చరిత్రలో అత్యధిక కాలం పాటు కొనసాగిన ప్రభుత్వ షట్‌డౌన్ ముగియడంతో ఆర్థిక కార్యకలాపాలు యథావిధిగా కొనసాగనున్నాయి. ముఖ్యంగా ఆర్థిక గణాంకాలు వెలువడటంతో ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత విధించే అవకాశం ఉంది. ఈ కారణంగానే బంగారం ధరలు పెరుగుతున్నాయని నిపుణులు భావిస్తున్నారు.

# సీనియర్ సిటిజెన్లకు ప్రభుత్వం భరోసా.

**హైదరాబాద్ పెన్ పవర్:** ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం వయో వృద్ధుల పోషణ సంక్షేమ చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేస్తూ వారికీ భరోసా కల్పిస్తున్నదని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ఐ. వో. సి. హాలు లో జిల్లా సంక్షేమ శాఖ ముద్రించిన వయోవృద్ధుల వారోత్సవాల పోస్టర్లని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో మంత్రికి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వృద్ధ తల్లిదండ్రులను నిరాదరించే ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల్లోంచి 15 శాతం వరకు చెల్లించేలా ఉత్తర్వులు జా రీచేస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లా లోని వయోవృద్దుల కోసం డే కేర్ సెంటర్ మంజూరు చేశామన్నారు. వయోవృద్ధులకు సేవలందిస్తున్న సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను, వారి సంఘ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్లు బి. ఎస్. లత, బి. రాజా గౌడ్,జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బి. నరేష్, సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కార్యదర్శి గౌరిశెట్టి విశ్వ నాథం, ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, అశోక్ రావు, కోశాధికారి వి. ప్రకాష్ రావు, యాకోబు హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులకు నమ్మి మోసపోవద్దు

**హైదరాబాద్ పెన్ పవర్:**
: రైతులు దాళారులకు నమ్మి మోసపోవద్దుని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం విక్రయించాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సూచించారు.
మేప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు.
ఈ సందర్భంగా
జగిత్యాల పట్టణంలోని 15వ వార్డు శంకులపల్లి లో మేప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ప్రారంభించి,వార్డులో 15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు .
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ
కేంద్ర ప్రభుత్వం వారి కి రూపాయలు 2,300 మద్దతు ధర ప్రకటించిన,
ఎఫ్సీఐ నిబంధనల వల్ల రాష్ట్రం ధాన్యం సేకరణతో రాష్ట్రానికి రూపాయలు 3 వేల కోట్ల నష్టం వస్తుందని,అట్టి నష్టాన్ని కేంద్రం భరించాలన్నారు.
రైతులు దళారులను నమ్మి మోసపోవద్దుని,ధాన్యం ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు అమ్మడం ద్వారా సరైన మద్దతు ధర పొందవచ్చునని ఆన్నారు.
రైతులు నూతన సాంకేతికత ఉపయోగించి,దేశంలో రాష్ట్రములో డిమాండ్ ఉన్న ఉత్పత్తులను పండించాలని అప్పుడే లాభాలు వస్తాయని తెలిపారు.
కండ్ల పల్లి చెరువు పునరుద్ధరణ కు 27 లక్షల మంజూరు చేయటం జరిగింది..అధికారుల నిర్లక్ష్యంతో నాసిరకం పనులు జరిగాయిన్నారు.
లింగం పెట్ గోవింద్ పల్లిలో మోప్మ వరి



కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని దృష్టికి వచ్చిందని కొనుగోలు కేంద్రం ఏర్పాటు కు కృషి చేస్తా అన్నారు. హామీ
లేఅవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలి...ప్లాట్ లు పెట్టేటప్పుడు యజమానులు ఆలోచన చేయాలని..
పట్టణంలో ప్లాస్టిక్ నివారణ ప్రజల అందరి బాధ్యత ఆన్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా మెప్మా కు ఆదాయం రావడం అభినందనీయం,మహిళ సంఘాలు స్టీల్ బ్యాంక్ ఏర్పాటు తో శుభ కార్యక్రమాలకు ఇవ్వడం వల్ల ఆదాయం పొందే అవకాశం ఉంది అని ఆదాయ మార్గాలు సృష్టించుకోవాలని అన్నారు.
రాష్ట్రంలోనే అత్యధిక నిధులు జగిత్యాల కు మంజూరు అయ్యాయిని,అభివృద్ధి కోసం అందరితో కలిసి పనిచేస్తానని
జగిత్యాల అభివృద్ధి నా లక్ష్యం అన్నారు.మహిళా సంఘాల అభ్యున్నతి కి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, పట్టణం నలువైపులా మార్కెట్ లు పార్కులు ఏర్పాటు చేయటం జరిగిందని,
15 వ వార్డులో 2 కోట్ల 21 లక్షలతో పనులు జరిగాయిని
రోడ్డు వేసేటపుడు మొక్కలు నాటడం కోసం స్థలం కేటాయించాలని అధికారులకు సూచించారు.
పట్టణం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన డీఈ ఆనంద్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, అడువాల లక్ష్మణ్ ,మాజీ కౌన్సిలర్ తోట మల్లికార్జున్, మెప్మ ఏవో శ్రీనివాస్,ఏఈ అనిల్, శరణ్,టీపీబీవో శ్రీకర్,టీఎంసీ రజిత నాయకులు డిష్ జగన్, కుసరి అనిల్,పిట్ట ధర్మరాజు, శ్రీనివాస్ రెడ్డి రవీందర్ రావు పంబల రాము కూతురు రాజేష్, దుమాల రాజ్ కుమార్, శరత్ రావు, కూతురు శేఖర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు ఆధ్యాత్మిక మహా సమ్మేళనం

**హైదరాబాద్ పెన్ పవర్:**కార్తీక మాసం సందర్భంగా మూడు రోజులపాటు ఆధ్యాత్మిక మహా సమ్మేళనం నిర్వహించనున్నారు. హైబిజ్ వన్ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు అమీర్పేట ధరమ్కరమ్ రోడ్డులోని ఎంసీహెచ్ గ్రౌండ్స్ లో హోమాలు, వ్రతాలు, అభిషేకాలు, పారాయణాలు నిర్వహించనున్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో కార్యక్రమ కరపత్రాన్ని ఇండో నేపాల్ రుద్రాక్ష ఆర్గనైజేషన్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ జి.పాండురంగ రావు, హైబిజ్ వన్ వ్యవస్థాపకురాలు జె.సంధ్యారాణి, రాజ్ పాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 14వ తేదీన గణపతి హోమంతో ప్రారంభమై మహా చండీ హోమం, శ్రీ లలితా సహస్రనామ హోమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 15న రుద్రాభిషేకం, రుద్ర హోమం, కీసరగుట్ట దేవస్థానం వారి ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణం, హనుమాన్
చాలీసా పఠనం, అయ్యప్ప స్వామి పడి పూజ నిర్వహిస్తున్నామని 16వ తేదీన అన్నవరం దేవస్థానం వారి ఆధ్వర్యం లో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, కార్తీక పురాణ విశిష్టత ప్రవచనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు ఎవ్వరైనా పూజా కార్యక్రమాల్లో పాల్గొనవచ్చునని పూర్తిగా ఉచితం, ఎలాంటి రుసుము ఉండదని తెలిపారు.

# వేల ఎకరాలకు సాగునీరు అందిస్తాం ..!

**హైదరాబాద్ పెన్ పవర్:**రాయచోటి నియోజకవర్గం లోని శ్రీనివాస పురం,వెలిగల్లు జలాశయం పనులు పూర్తయితే నియోజకవర్గం వ్యాప్తంగా 70 వేల ఎకరాలు సాగుకు నీరు అందుతుంద అందుతుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు, గురువారం అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోని చిన్నమండెం లో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని తన సోదరుడు లక్ష్మీప్రసాద్ రెడ్డి, సతీమణి హరితముతో హరితమ్మ తో కలసి మంత్రి ప్రారంభించారు . ఈ సందర్భంగా రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ10 ఏళ్లుగా శ్రీనివాస్ పురం రిజర్వాయర్ పనులు నిలిచి పొయ్యాయ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ప్రాజెక్టులు పూర్తి అయ్యేందుకు 390 కోట్లు నిధులు సీఎం చంద్ర బాబు నాయుడు మంజూరు చేయడం జరిగిందని వివరించారు.
రూ.25 కోట్లతో వెలిగల్లు కాలువలు పూర్తిచేసేలా నిధులు కేటాయించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.త్వరలోనే టెండర్లు పిలిచి పనులు కూడా త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. రాయచోటి నియోజకవర్గం లో కరూర్ శాశ్వతంగా రూపుమాపేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నట్లు మంత్రి చెప్పారు శ్రీనివాసపురం వెలిగల్లు నీళ్లతో నియోజకవర్గంలోని చెరువులన్నింటినీ నింపి ఆయకట్టు భూములను సాగులోకి తీసుకొస్తామని వివరించారు సాగునీటితోపాటు నియోజకవర్గంలో తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని చెప్పారు గత ప్రభుత్వం
ప్రాజెక్టుగా నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. రెండు రోజుల క్రితం రాయచోటి పర్యటనకు విచ్చేసిన చంద్రబాబు నాయుడు సాగునీరు తాగునీరు పై రాయచోటి నియోజకవర్గానికి వరాల జల్లు కురిపించారని సంతోషం వ్యక్తం చేశారు.చిన్నమండెం టౌన్ నందు మండల అధ్యక్షులు ముగిరెడ్డప్ప ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయంను కుటుంబ సభ్యులతో కలసి మంత్రి ప్రారంభించారు

# మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని కలిసిన సినీ దర్శకుడు రాజ్ నరేంద్ర



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణకు చెందిన సినీ దర్శకుడు రాజ్ నరేంద్ర గురువారం మాజీ మంత్రి జీవన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. రాజ్ నరేంద్ర ను శాలువాతో సత్కరించిన జీవన్ రెడ్డి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ, అడవుల సంరక్షణ అనే అంశాల ఆధారంగా "వనం" వంటి సినిమా ను తీయడం అభినందనీయమన్నారు. నేటి పరిస్థితుల్లో ఇలాంటి సినిమాలు సమాజానికి అవసరమని జీవన్ రెడ్డి అన్నారు. సమాజాహితాన్ని కోరే ఇలాంటి సినిమాలకు యాభై శాతం రాయితీ కల్పించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కోరారు..

# పదవ తరగతి పరీక్ష కేంద్రాలు పరిశీలన

**హైదరాబాద్ పెన్ పవర్:**తుగ్గలి మండల పరిధిలోని గల పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా పరీక్షల ఉప కమిషనర్ గోవింద నాయక్ గురువారం రోజున పరిశీలించారు.పదవ తరగతి పరీక్షల నిర్వహణలో భాగంగా తుగ్గలి మండలంలో గల తుగ్గలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను,నోవి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ను,జొన్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను పరిశీలించి,పాఠశాలల పరీక్ష కేంద్రంలో గల సదుపాయాలను ఆయన పరిశీలించారు.అనంతరం హై స్కూల్ నందు పదవ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించే ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గోవింద నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల ఫలితాల మెరుగుదలకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని సూచించారు.పిల్లలలో ఉన్న ఇతర అలవాట్లను వదిలించుకుని పూర్తిగా పరీక్షలపై దృష్టి పెట్టేలా వారికి దిశా నిర్దేశం చేయాలని,కనీసం 90 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని ఆయన తెలియజేశారు.

## ఉత్తమ వైద్య విద్యార్థులను ప్రశంసించిన ఎమ్మెల్యే డా. సంజయ్

**హైదరాబాద్ పెన్ పవర్:**జగిత్యాల వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం ఫలితాలలో డిస్టింక్షన్ పాసైన విద్యార్థులను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రశంసించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాల లో నిర్వహించిన ఇండక్షన్, వైట్ కోట్ సెర్మనీ ప్రొగ్రాం లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదటి సంవత్సర మెడికల్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ప్రశంసించి మెడల్స్ అందించి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే ను నిర్వాహకులు శాలువాతో, మేమేంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.సునీల్, సూపరిండెంట్ డా.కృష్ణ మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ అర్చన, ప్రొఫెసర్స్ హెచ్.ఓ.డి లు, మెడికల్ విద్యార్థులు, తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా పరిషత్ హై స్కూల్ బద్దిపడగ విద్యార్థులకు సైబర్ నేరాల గురించి అవగాహన పాల్గొన్న రాజగోపాలపేట ఎస్ఐ వివేక్, సిద్దిపేట షీటీమ్ బృందం



**హైదరాబాద్ పెన్ పవర్:** బద్దిపడగ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాల పై రాజగోపాలపేట ఎస్ఐ వివేక్, సిద్దిపేట షీటీమ్ బృందం అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఎస్ఐ వివేక్ మాట్లాడుతూ. షీటీమ్ యొక్క ప్రాముఖ్యత, నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి. గతంలో జరిగిన సైబర్ నేరాల గురించి సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు తదితర అంశాల గురించి మరియు చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. మరియు ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100,, సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434 , స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్

9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ పద్మ, ఉపాధ్యాయులు,సిద్దిపేట షీటీమ్ సిబ్బంది ఏఎస్ఐ కిషన్, కానిస్టేబుల్ ప్రవీణ్, మహిళా కానిస్టేబుల్ రజిని, మమత పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయ లక్ష్యంగా పనిచేయాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలుగుదేశం కార్యకర్త పేదవాడి గొంతుకై నడవాలని వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని ఆ పార్టీ అరకు నియోజకవర్గ పరిశీలకులు లికరణం శివరామకృష్ణ నియోజకవర్గ ఇన్చార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర పిలుపునిచ్చారు. అరకులోయలో తెలుగుదేశం పార్టీ మండల, క్లస్టర్, యూనిట్, విలేజ్, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం గురువారం నిర్వహించారు. నియోజకవర్గ పరిశీలకులు కరణం బలరామకృష్ణ అధ్యక్షతన సియ్యారి దొన్ను దొర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మండల, క్లస్టర్, విలేజ్, బూత్, కమిటీల సభ్యులతో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం సియ్యారి దొన్ను దొర కరణం శివరామకృష్ణ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. తెలుగువారి శ్వాస తెలుగుదేశం అని వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయవలసిన అవసరం ఉందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ పేదల సంక్షేమం, అభివృద్ధి అని పేర్కొన్నారు. ప్రజలతో నిరంతరం మమేకమవుతూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు ప్రజలతో నిరంతరం మమేకమవుతూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. నియోజకవర్గ స్థాయి నుంచి మండల, క్లస్టర్, యూనిట్, విలేజ్, బూత్ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ తమ తమ స్థాయిల్లో ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ తెలుగుదేశం పార్టీ బలోపేతం చేయాలన్నారు. ప్రతి ఇంటా పసుపు జెండా ఎగిరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నాటి ఎన్టీ



రామారావు దగ్గర నుంచి నేటి చంద్రబాబునాయుడు వరకు తెలుగుదేశం పార్టీ ఎన్నిసార్లు ప్రభుత్వాన్ని స్థాపించిన గిరిజనుల అభివృద్ధి కోసం వారి సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చిందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ప్రజలలో తెలుగుదేశం పార్టీకి అత్యంత ఆదరణ ఉన్న దానిని ఓట్ల రూపంలో మలుచుకోవడం మన వైఫల్యం చెందుతున్నామని అన్నారు. అత్యంత పారదర్శకంగా తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలు జరిగాయన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఏదైనా అంశం ఉంటే సమన్వయంతో మాట్లాడాలి తప్ప బహిరంగ వ్యాఖ్యల వలన మనకు మనమే తక్కువ చేసుకున్న వాళ్లమవుతాం అన్న విషయం గుర్తించాలన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం దిశగా తనతో పాటు అందరము అడుగులు వేద్దామని దొన్ను దొర సందర్భంగా చెప్పారు. ఎన్టీరామారావు ఏ ఆశయంతో అయితే పార్టీని స్థాపించారో.. నేడు చంద్రబాబు నాయుడు , నారా లోకేష్ గారు అదే ఆశయంతో పార్టీని ముందుకు నడిపిస్తున్నారని మనమంతా వారికి అండగా నిలవాలని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో విజయ సాధించేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ఉన్న ఆరు మండలాల మండల, క్లస్టర్, యూనిట్, విలేజ్, బూత్ కమిటీల ప్రతినిధుల సభ్యులు, అరకు పార్లమెంట్ కోశాధికారి పంతాల నాగేశ్వరరావు పెదలబుడు సర్పంచ్ పొట్టేలు దాసుబాబు శెట్టి బాబురావు కమిడిసుబ్బారావు మాజీ ఎంపిటిసి సాకేరి అర్జున్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అధ్యక్షులు లోకోయి మహాదేవ్ కిల్లో.ఆనందరావు శతక .బొంజుబాబు కిలో పద్మ వెచ్చంగి కొండయ్య సోవేరి కొండలరావు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.